# భానుమతి

భానుమతి రాత్రి కల్లోకొచ్చింది ఏదో మాటా మాటా వచ్చి మా ఆవిడ అగ్గిమీద గుగ్గిలమైపోయింది. ఆవిడ పెట్టిన చివాట్లన్నీ భోంచేసి పడుకునేసరికి పదకొండు దాటింది మంచంమ్మీద పడి దొర్లగా దొర్లగా ఒంటిగంటకి నిద్రపట్టలేదు.

తెల తెలవారుతూ వుండగా మగత నిద్రలో ఉండగా కల్లోకొచ్చింది, వచ్చి మంచమ్మీద నా పక్కనే పడుకుంది. ముద్దెట్టుకుంది. ముద్దెట్టుకోబోతే దవడ వాచేట్టు లెంపకాయ కొట్టింది. తర్వాత ఏమిటేమిటో గొడవ గొడవ...సరిగ్గా గుర్తు లేదుగాని - ఈ కల వల్ల భానుమతి మళ్ళీ గుర్తు గానీ వచ్చింది.

చూసి రెండేళ్ళు దాటింది. ఏదో ఆఫీసు పనిమీద హైదరాబాదొచ్చి, మా ఇంటికొచ్చింది ఒక గంటసేపు కూడా వుండిలేదు. వెళ్ళేటప్పుడు మళ్ళీ వస్తానెమ్మని రాలేను వెళ్తూ వెళ్తూ బస్‌డిపోనుంచి ఫోన్ చేసింది - ఉండే అవకాశం లేదనీ, వెళ్ళిపోతున్నాననీ. మా ఇంట్లో కూచున్న కాసేపట్లోనే మా ఆవిడ భానుమతి పేగులు లెక్కబెట్టేసి

ంది. "ఏమిటండీ ఆమనిషీ ఆ తీరూనూ?
జాకెట్టూ...హవ్వ! అదేం హొయ్యే
బుగ్గలు నొక్కుకుంది అలాంటి వేషా
ఎవ ఎల్లా వూగుకుంటాడ డీ..." —

ఇంకా పెళ్ళి కాలేదన్నాను. దాంతో మరీ ఆశ్చర్య పోయి - "అన్నేళ్ళొచ్చినా, ఇంకా పెళ్ళికాకపోవట మేమిటండీ" - అని - "అయినా యిలాంటి వేషాలేసేదాన్ని ఎవరు చేసుకుంటార్లెండి" — అని తనకి తనే సమాధానం చెప్పుకుంది. మా ఆవిడ అంత చులకనగా మాట్లాడ్డం నాకు నచ్చలేదు. కాని ఆ మాట పైకనడానికి ధైర్యమూ చాల్లేదు. "దాన్నేమంటే మీకెందుకు? దానికీ మీకూ ఏమిటి సంబంధం-" అని నా ప్రాణాలు తోడేస్తుంది.

భానుమతి బి. ఏ లో నా క్లాస్‌మేట్. ఇప్పుడు మా ఆవిడన్నట్టుగానే, అప్పుడుకూడా కాలేజీలో నలుగురూ నాలుగు రకాలుగా అనేవారు - చాటున. పైకనడానికి ఎవడికీ దమ్ములుండేవి కావు. కాలేజీలో వున్నన్నాళ్ళూ కూడ - స్టూడెంట్లేమిటి, లెక్చరర్లేమిటి అందర్నీ ఒకవూపు వూపింది.

ఇది పదేళ్ళనాటిమాట, అప్పటికి ఆమెకి మహావుంటే పద్దెనిమిదేళ్ళుండేవి. ఉపమానం అంత మంచిది కాదుగాని- మనం ఇంగ్లీషు సినిమాల్లో చూస్తామే, మాంచి గుర్రాలు- తెగబలిసి నున్నగా నిగనిగలాడుతూ ఛెంగు ఛెంగున ఎగు

రుతూ వుంటాయి-అదుగో ఆ రకం...
భానుమతి చురుగ్గా చలాకీగా, ఆర...
పొగరుమోత్తనంగా, నవ్వుతూ పేలుత...

ఆమె కాలేజీలో అందరికీ ...ం
వుండేదో అంత టెర్రర్‌గా కూడా వుండేది.
వేషాలేస్తుంటే - ఒకసారి నడిరోడ్డుమీద-ఇద్ద...
ళ్ళని చెప్పుదీసి చెడామడా వాయించింది.

ఇంకోసారి - తెలుగు లెక్చరర్ పాఠం చెప్తున్నాడు. ఆమె బల్లమీద ముందుకొరిగి శ్రద్ధగా వింటోంది. పమిట జారిపోయింది పాపం చూసుకోలేదు. లెక్చరర్ చూశాడు. కొంతసేపు అటే చూస్తూ పాఠం చెప్పాడు. తర్వాతపాఠం చెప్పడం మానేసి అటే చూడ్డం మొదలెట్టాడు. బ్రహ్మచారేమో, అందులోనూ తెలుగు పండితుడేమో — కావ్యాల్లో, ప్రబంధాల్లో చదువుకున్న అందమంతా కళ్ళెదట కనబడేసరికి వెర్రెత్తిపోయింది. మానవుడికి, పక్కన కూర్చున్న అమ్మాయి మోచేత్తో ఓపోటు పొడిచేసరికి, భానుమతి అసలువిషయం గ్రహించింది. పమిటేసుకుంటూ- "ఏం మాస్టారూ అలా చూస్తున్నారు? వరూధిని ఇక్కడ లేదు. మీ చేతిలోని పుస్తకంలో వుంది," - అంది, క్లాసందరికీ వినబడేట్టుగా. ఆవేళ వరూధినీ ప్రవరుల ప్రణయ ఘట్టం చెపుతున్నాడు లెక్చరర్. భానుమతి విట్టుతో క్లాసంతా గొల్లుమన్నారు! పాపం ఆ లెక్చరర్ ఏమీ అనలేక, ఏదో వంకతో, క్లాసు మధ్యలో వదిలేసి వెళ్ళి

పోయాడు. ఆమె కాలేజీలో వున్న మూడేళ్లలోనూ ఇలాంటి సంఘటనలు నవాలక్ష.

ఆమె పిచ్చిలోపడి చదువులు పాడుచేసుకున్నవాళ్ళున్నారు. ఆరోగ్యం పాడుచేసుకున్న వాళ్ళున్నారు. చాలా మందిని చాలా చాలా ఆటలాడించింది. ఫూల్స్ని చేసింది కాని ఎవడికీ లొంగలేదు.

ఆ రోజుల్లో నేను చాలా బుద్ధిమంతుణ్నని కాలేజీలో పేరు. విశేషమేమిటంటే, ఆమె దృష్టిలో కూడ బుద్ధిమంతుణయ్యాను. నా గది ఆమె యింటికి దగ్గరగా వుండేది.

భానుమతికి అమ్మా నాన్నా లేరు. చిన్నతనంలోనే పోయారట తోడబుట్టినవాళ్ళుకూడ ఎవరూ లేరు. పిన తండ్రి పెంచి పెద్దచేశాడు.

భానుమతి నన్ను చాలాసార్లు వాళ్ళింటికి తీసుకెళ్ళింది. తనుకూడా నా గదికి అప్పుడప్పుడూ వచ్చేది. వాడలి చచ్చేవాణ్ని — ఎవరేమనుకుంటారోనని. నేను రానన్నా వినకుండా బలవంతాన సినిమాలకీ షికార్లకీకూడా తీసుకెళ్లేది. కాలేజీలో చాలామంది శ్రేయోభిలాషులు నాకు వార్నిరిగ్ యిచ్చారు - "ఒరే, భానుమతితో తిరుగుతున్నావ్, ముంచేస్తుంది జాగ్రత్తసుమా!" - అని. చాల మంది ఏడిచారుకూడా - ఆమెను పట్టానని.

కాలేజీలో అంతమంది ఆడపిల్లలున్నా ఆమె ఎవరితోనూ అంత స్నేహంగా వుండేదికాదు. ఆమె అంటే ఆడపిల్లలకికూడా భయమే - తమనికూడా ఎక్కడ పడగొడుతుందోనని. అందుకే ఎవరూ దగ్గర కొచ్చేవారుకాదు.

విచిత్రమేమిటంటే - ఆమెతో పరిచయం పెరిగిన కొద్దీ ఆమె తత్వమేమిటో పసిగట్టడం నాకు మరీ కష్టమైపోయింది నాతో విడిగా వున్నప్పుడు చాలా సీరియస్‌గా వుండేది. ఉన్నట్టుండి ఏదో ఫిలాసఫీ మాట్లాడేది. ఆడపిల్లల్ని అసహ్యించుకునేది-"మగాణ్ని చూడగానే ఈ సిగ్గు లేమిటి; ఈ భయాలేమిటి; ఈ దాక్కోవడాలేమిటి ? ఇవన్నీ పోయి నేనూ మగాడితో సమానమే అనేభావం. ధీమావస్తేగాని, ఈ దేశంలో ఆడదానికి మోక్షం లేదు" అనేది. ఇలాగే చాలా విషయాల గురించి విచిత్రంగా మాట్లాడేది. వింటూ కూచునేవాణ్ణి ఎదురుమాట చెప్పేవాణ్ని కాదు. రెండు మూడుసార్లు వాదించి దారుణంగా ఓడిపోయాను.

చదువులోకూడ చాలా తెలివైంది. ఎప్పుడూ చదివినట్లే వుండేదికాదు. అయినా ఫస్టు మార్కులు తెచ్చుకునేది. ఫైనలియర్‌లో వుండగా కొత్తగా హిస్టరీ లెక్చరర్ ఒకతనొచ్చాడు. కుర్రాడే- పెళ్ళికాలేదు, ఆడపిల్లల్ని చాలామందిని వల్లో వేసుకున్నాడు. భానుమతికోసం కూడ వలవేశాడు. పడినట్టే పడి, అందీ అందకుండా, అతన్ని

నానాతిప్పలూ పెట్టి- చివరికొకనాడు- అతను రాసిన ఉత్తరాలన్నీ తీసుకెళ్ళి ప్రిన్సిపాల్ ముందు పెట్టింది ప్రిన్సిపాల్ ఆ లెక్చరర్‌ని పిలిపించి నానా చివాట్లూ వేశారు.

ఫైనల్ పరీక్షలు రాస్తూండగా-ఒకనాడు ఆ లెక్చరరే మాకు ఇన్విజిలేటర్‌గా వచ్చాడు. ఇంకో ఆడపిల్ల దగ్గర దొరికిన కాపీ కాగితం, భానుమతిదగ్గర దొరికిందని అబద్ధమాడి, గొడవ చేశాడు. ప్రిన్సిపాల్‌ని పిలిపించాడు. అనుకోని ఈ సంఘటనతో షాక్ తింది. ఆ లెక్చరర్‌ని ప్రిన్సిపాల్ ముందే అడ్డమైనతిట్లూ తిట్టి, పేపర్ వాడి మొహాన కొట్టి హాల్లోంచి బయటికి కెళ్ళిపోయింది. తర్వాత రెండు మూడు పరీక్షలుంటే అవి కూడా రాయలేదు.

నేను సెకండ్ క్లాస్‌లో పాసయ్యాను. ఫస్ట్‌క్లాస్‌లో పాసవ్వాల్సిన భానుమతి తప్పింది. రిజల్ట్స తెలిసిన నెల రోజులకే నాకిక్కడ ఉద్యోగ మొచ్చింది. సర్టిఫికేట్స కోసం కాలేజీ కెళ్ళినప్పుడు ఆమె యింటికి కూడా వెళ్ళాను. ఉద్యోగమొచ్చిందని చెప్తే సంతోషించింది. మరి నీ సంగతేమిటన్నాను. "మా బాబాయ్ పెళ్ళి చేస్తానంటున్నాడు. నే నొద్దంటున్నాను" అంది.

అంతే. మళ్ళీ రెండేళ్ళ క్రితం ఇక్కడికొచ్చినప్పుడే భానుమతిని చూడ్డం. అయితే అప్పుడప్పుడూ ఉత్తరాలు రాసేది ఆమె రాసిన వాటికంటే వాళ్ళా వీళ్ళా చెప్పగా విన్నకథ లెక్కువున్నాయి. నే నొచ్చిన రెండేళ్ళ తర్వాత

బి. ఏ. పూర్తి చేసింది. వాళ్ళ బాబాయి ఎంత ప్రయత్నించినా ఆమెను పెళ్ళాడ్డాని కెవరూ ముందుకు రాలేదు. వచ్చినవాళ్ళని-పెళ్ళిచూపుల్లో నానా ప్రశ్నలూ అడిగి హడలకొట్టింది వాళ్ళ బాబాయికి విసుగెత్తి, కోపమొచ్చి పెళ్ళి ప్రయత్నాలే మానేశాడు ఇదంతా ఆమే రాసింది.

"పెళ్ళంటే నాకిష్టంలేక కాదు; నా శరీరంమీద, నా అందంమీద చూపిన మోజు-నా మనసుమీద, నా అభిప్రాయాలమీదా ఎవరూ చూపటంలేదు. అలాంటివాళ్లు నా కక్కర్లేదు. నా సంగతి నీకు బాగా తెలుసు గదా-నీ దృష్టిలో నాకు తగ్గ వాడెవడన్నా వుంటే చూడు"- అని రాసిందొక ఉత్తరంలో. అలాగేనని సమాధానమైతే రాశానుగాని, ఆమెకి తగిన వరుణ్ణి వెదకడమంటే మాటలా! నావల్ల కాలేదు. తర్వాత కొన్నాళ్ళకి ఆమెకు విశాఖపట్నంలో ఉద్యోగమొచ్చి వెళ్ళిపోయింది. ఇప్పుడూ అక్కడే వుంటోంది ఇంకా పెళ్ళికాలేదు.

మా క్లాస్‌మేటొకడు-రామారావని-వాడూ విశాఖపట్నంలోనే వుంటున్నాడు. వాడీమధ్య ఇక్కడికొచ్చి, నాతో, నేను నమ్మలేని వార్తొకటి చెప్పాడు "భానుమతి పూర్తిగా చెడిపోయింది! అడ్డమైన వాళ్ళతోనూ తిరుగుతోంది; పెళ్ళి పెటాకులూ లేవు; అడిగేవాళ్ళు లేరు; ఒంటరిగానే వుంటోంది మరీ హద్దు మీరిపోయింది" అన్నాడు.

ఇది నేను నమ్మలేని వార్త చాలామంది మగాళ్ళని ఏడిపించింది ఆడించింది అంతే, అంతకుమించి మరేంలేదు. అందాకా ఎందుకు? నాతో అంత చనువుగా సన్నిహితంగా ఉండేదా, ఎప్పుడూ ఒక్క అనరానిమాట అనలేదు చెయ్యరాని పని చెయ్యలేదు. అందుకే నాకు గౌరవం, అభిమానం. అలాంటిది యిట్లా మారిందంటే నమ్మలేను.

○ ○ ○

మా బాస్‌కి నామీద ప్రేమ ఎక్కువై ఎక్కడెల్లా టూర్ మీద పంపుతాడు ఈసారి విశాఖపట్నం వెళ్ళి రమ్మన్నాడు. మరోచోటికైతే వద్దనేవాణ్ణే కాని విశాఖపట్నం అనగానే ఎగిరి గంతేశాను. భానుమతిని చూడొచ్చు.

○ ○ ○

నాపని పూర్తవగానే భానుమతి పనిచేసే ఆఫీసు కెళ్ళాను. నన్నుచూసి చాలా సంతోషించింది, ఇంటికి వెళ్దాం రమ్మని తీసుకెళ్ళింది. "నువ్వొక్కదానివే ఉంటున్నావా?" అన్నాను.

"అప్పుడప్పుడూ ఎవరెన్నా వస్తూంటారు"- అని నవ్వింది.

వెళ్ళిపోతానంటే, కాదు ఈ రాత్రికుండి వెళ్ళమని బలవంతం చేసింది. సంగతేమిటో తెలుసుకోవచ్చుగదా అని నేనూ వుండిపోయాను.

ఆ రాత్రి భోజనాలయ్యాక-నాకు ఆరుబయట మంచమేసింది తాంబూలమిచ్చింది, పక్కనే కూర్చుంది. కాసేపు పిచ్చాపాటీ మాట్లాడాక-నేను అసలు విషయంలోకి దింపాను. "నీ గురించి వింటున్నాను ఏమిటిది? నేను చాలా బాధపడుతున్నాను"-అన్నాను, కాస్త సీరియస్‌గా.

భానుమతి నవ్వింది. ఆ నవ్వు చిత్రంగా కనిపించింది. నవ్వి- "చూడు సుబ్బారావ్! నీకు ఆకలేస్తుంది. తినడానికి నీ దగ్గరేమీ ఉండదు. నాలుగు రోజులు పస్తులుంటావ్. ఆ తర్వాత అడుక్కునో; అప్పుడూ దొరక్కపోతే దొంగతనం చేసయినా సరే, ఆకలి తీర్చుకుంటావ్. ఆకలి తీర్చుకోవడమన్నది చాలా సహజం. అవసరం. అయితే ఒకొక్కప్పుడు - ఆ అవసరం తీర్చుకోడానికి అనుసరించే మార్గాలు - అవసరం తీరిపోయినవాళ్ళకి - తప్పుడు దార్లుగా కనిపిస్తాయి. దానికి నువ్వేం చెయ్యలేవు" —అంది.

ఇంకేమంటాను?"

—o—